# ఖండాలు

## ఆసియా ఖండం

1. ఆసియా ఖండం ఉనికి?

జ. 10° దక్షిణ అక్షాంశం నుంచి 80° ఉత్తర అక్షాంశం వరకు,
28° తూర్పు రేఖాంశం నుంచి 170° పశ్చిమ రేఖాంశం వరకు

2. ఆసియా ఖండం విస్తరణ?

జ. 44. 25 మిలియన్ల చదరపు కిలోమీటర్లు

3. ఆసియా ఖండం సరిహద్దులు?

జ. తూర్పు – పసిఫిక్ మహాసముద్రం
పడమర – యూరల్ పర్వతాలు
ఉత్తరం – ఆర్కిటిక్ మహాసముద్రం
దక్షిణం – హిందూ మహాసముద్రం

4. ఆసియా ఖండంలో విస్తీర్ణం దృష్ట్యా అతిపెద్ద దేశం?

జ. రష్యా (17.01 మిలియన్ల చదరపు కిలోమీటర్లు)

5. ఆసియా ఖండంలో విస్తీర్ణం దృష్ట్యా అతిచిన్న దేశం?

జ. మాల్దీవులు (300 చ.కి.మీ.)

6. ఆసియా ఖండంలో అత్యధిక జనాభా ఉన్న దేశం?

జ. చైనా

7. ఆసియా ఖండంలో సూర్యుడు మొదట ఉదయించే దేశం?

జ. జపాన్

8. ఆసియా ఖండంలో ఎత్తైన ప్రాంతం?

జ. ఎవరెస్ట్ (8,848 మీటర్లు)

9. ఆసియా ఖండంలో ఎత్తైన పీఠభూమి?

జ. టిబెట్ పీఠభూమి (దీన్నే ప్రపంచ పైకప్పు అంటారు)

10. ఆసియా ఖండంలో అత్యంత లోతైన అగాధం?

జ. మెరియానా అగాధం

11. ఆసియాలోని అతిపెద్ద దీవుల సముదాయం?

జ. ఇండోనేషియా

12. ఆసియాలోని గొప్ప జలపాతం?

జ. కోహినే

13. ప్రపంచంలో అతిపెద్ద ఖండం?

జ. ఆసియా

14. ఆసియా ఖండం మీదుగా వెళుతున్న ప్రధాన అక్షాంశాలు?

జ. భూమధ్యరేఖ (0°), కర్కటరేఖ (23½° ఉత్తర), మకరరేఖ (23½° దక్షిణ)

15. ఆసియా ఖండం మధ్య మీదుగా వెళుతున్న రేఖాంశం?

జ. 90° తూర్పు రేఖాంశం

16. ప్రపంచ భూ విస్తీర్ణంలో ఆసియా ఖండం విస్తీర్ణం ఎంత శాతం?

జ. 29. 81%

17. ఆసియా ఖండపు భూ విస్తీర్ణంలో మైదానాలు ఎంత శాతం?

జ. 32%

18. సైబీరియా మైదానం ఏ దేశంలో ఉంది?

జ. రష్యా

19. సైబీరియా మైదానం ఎక్కడి నుంచి ఎక్కడి వరకు విస్తరించి ఉంది?

జ. యూరల్ పర్వతాల నుంచి పసిఫిక్ మహాసముద్రం వరకు

20. భారతదేశంలోని గంగా, సింధు మైదానం ఏ మట్టితో కూడి ఉంది?

జ. ఒండ్రు మట్టి

21. హోయాంగ్ హో, హ్యూంహూ యాంగ్‌ట్సియాంగ్, సికియాంగ్ ఏ దేశంలోని ప్రముఖ నదులు?

జ. చైనా

22. ఐరావతి నదీ మైదానం ఏ దేశంలో ఉంది?

జ. మయన్మార్

23. టైగ్రిస్, యూఫ్రటీస్ మైదానం ఏ దేశంలో ఉంది?

జ. ఇరాక్

24. మెకాంగ్ నదీ మైదానం ఏ ప్రాంతంలో ఉంది?

జ. ఆగ్నేయాసియా

SAKSHI

25. ఆసియా ఖండపు భూ విస్తీర్ణంలో పర్వతాల శాతం?

జ. 20%

26. ఎవరెస్ట్ శిఖరం ఏ దేశంలో ఉంది?

జ. నేపాల్

27. టియాన్ షాన్ పర్వతాలు ఏ దేశంలో ఉన్నాయి?

జ. చైనా

28. ఆల్టాయ్, యాబ్లోనోవి పర్వతాలు ఏ దేశానికి చెందినవి?

జ. రష్యా

29. హిందూకుష్ పర్వతాలు ఏ దేశ భూభాగంలో ఉన్నాయి?

జ. ఆఫ్ఘనిస్తాన్

30. ట్రాన్స్ హిమాలయ మండలంలోని పర్వతాలు?

జ. కున్‌లున్ పర్వతాలు

31. ఆసియా ఖండంలోని పీఠభూములు?

జ. ఇరాన్ పీఠభూమి – ఇరాన్
టిబెట్ పీఠభూమి – టిబెట్
దక్కన్ పీఠభూమి – భారతదేశం
షాన్, టియాన్‌షాన్ – చైనా
కాబో – మంగోలియా

32. టిబెట్ పీఠభూమి ఏ పర్వతశ్రేణుల మధ్య ఉంది?

జ. హిమాలయాలు (కున్‌లున్)

33. టైగ్రిస్, యూఫ్రటిస్ నదులు ఏ దేశంలో ప్రవహిస్తున్నాయి?

జ. ఇరాన్

34. చైనా దేశానికి చెందిన ప్రముఖ నదులు?

జ. హోయాంగ్ హో, యాంగ్‌ట్సీకియాంగ్, సికియాంగ్

35. మయన్మార్ దేశానికి చెందిన ప్రముఖ నది?

జ. ఐరావతి

36. మీకాంగ్ నది ఏ దేశంలో ఉంది?

జ. వియత్నాం

SAKSHI

37. యూరల్ నది ఏ దేశంలో ఉంది?

జ. రష్యా

38. ఆసియా ఖండపు అతి పొడవైన నది?

జ. రష్యాలోని అమూర్

39. ఆసియా ఖండంలో రెండో పొడవైన నది?

జ. మీకాంగ్ (పొడవు – 3,640 కి.మీ.)

40. భారతదేశంలోని అతిపెద్ద ఎడారి?

జ. థార్

41. 'గోబి' ఎడారి ఏ దేశంలో ఉంది?

జ. మంగోలియా

42. ఇండోనేషియాలోని దీవుల సంఖ్య?

జ. 13,500

43. ఆసియా ఖండంలో పెద్ద సరస్సు?

జ. కాస్పియన్

44. ఆసియా ఖండంలో లోతైన సరస్సు?

జ. బైకాల్

45. ఆసియా ఖండంలో పెద్ద ద్వీపం?

జ. బోర్నియో

46. ఆసియా ఖండంలో లోతైన ప్రాంతం?

జ. మృత సముద్రం

47. ఆసియా ఖండం అంతర్భాగాలు ఏ శీతోష్ణస్థితిని కలిగి ఉంటాయి?

జ. ఖండాంతర్గత శీతోష్ణస్థితి

48. ఏ పవనాలు భూమధ్యరేఖను దాటిన తర్వాత ఉత్తరార్ధ గోళంలో నైరుతి రుతుపవనాలుగా పిలుస్తున్నారు?

జ. ఆగ్నేయ వ్యాపార పవనాలు

49. ఆసియా ఖండంలో ఎక్కువ వర్షపాతం ఏ కాలంలో ఉంటుంది?

జ. వేసవి కాలం

50. ఆసియా ఖండం ఉత్తర భాగంలో ఉన్న భూభాగం?

జ. టండ్రాలు

51. టండ్రాల్లో పెరిగే వృక్ష జాతులు?

జ. తృణ జాతులు

52. శృంగాకారపు అరణ్యాలు ఎక్కడ పెరుగుతాయి?

జ. టైగా మండలం

53. శృంగాకారపు అరణ్యాల్లో పెరిగే వృక్షాలు?

జ. పైన్, ఫర్, స్ప్రూర్స్, లార్చ్, బిర్చ్

54. టైగా ప్రాంతంలో కన్పించే జంతువులు?

జ. నక్క, స్కేబుల్, మింక్

55. టైగాకు దక్షిణంగా ఉండే గడ్డి భూములు?

జ. స్టెప్పీలు

56. 'స్టెప్పీ' ప్రాంతంలో కన్పించే జంతువులు?

జ. లేడి, ఒంటె, గాడిద, చిరుత

57. ఉష్ణమండల రుతుపవన అరణ్యాల్లో లభించే వృక్ష సంపద?

జ. టేకు, మద్ది, మంచి గంధం

58. ఉష్ణమండల రుతుపవన అరణ్యాలు ఏ దేశాల్లో విస్తరించి ఉన్నాయి?

జ. మలేషియా, ఇండోనేషియా, న్యూగినియా, భారతదేశం, మయన్మార్, థాయ్‌లాండ్

59. తూర్పు ఆసియాలోని అడవులు?

జ. సమశీతోష్ణ అడవులు

60. ఆసియా ఖండపు దక్షిణ భాగంలో భూమధ్యరేఖా ప్రాంతంలో పెరిగే అడవులు?

జ. సతత హరిత అరణ్యాలు లేదా భూమధ్యరేఖా అరణ్యాలు

61. భూమధ్యరేఖా అరణ్యాలు ఏ దేశాల్లో విస్తరించి ఉన్నాయి?

జ. మలేషియా, బోర్నియా, ఇండోనేషియా

62. ప్రపంచంలో అత్యధిక జనాభా ఉన్న ఖండం?

జ. ఆసియా

SAKSHI

63. ప్రపంచ జనాభాలో ఎంత శాతం జనాభా ఆసియాలో నివసిస్తున్నారు?

జ. 65%

64. ఆసియాలోని ముఖ్య దేశాలు – వాటి రాజధానులు.

జ.

| దేశం | | రాజధాని | దేశం | | రాజధాని |
|---|---|---|---|---|---|
| భారతదేశం | – | న్యూఢిల్లీ | చైనా | – | బీజింగ్ |
| పాకిస్తాన్ | – | ఇస్లామాబాద్ | బంగ్లాదేశ్ | – | ఢాకా |
| నేపాల్ | – | ఖాట్మండు | భూటాన్ | – | థింపు |
| మయన్మార్ | – | రంగూన్ | శ్రీలంక | – | కొలంబో |
| మలేషియా | – | కౌలాలంపూర్ | ఇండోనేషియా | – | జకార్తా |
| సింగపూర్ | – | సింగపూర్ సిటీ | జపాన్ | – | టోక్యో |

65. చిట్టగాంగ్ నగరం ఏ దేశంలో ఉంది?

జ. బంగ్లాదేశ్

66. బసాకా నగరం ఏ దేశానికి చెందింది?

జ. జపాన్

67. చెట్లను నరికి, నేలను చదును చేసి వ్యవసాయం చేస్తూ భూసారం తగ్గిన తర్వాత దాన్ని వదిలి మరొక ప్రదేశంలో వ్యవసాయం కొనసాగించే పద్ధతి?

జ. విస్థాపన లేదా పోడు వ్యవసాయం

68. పొలాన్ని దున్నడానికి జంతువులను ఉపయోగిస్తూ, ఎక్కువమంది పనివారితో చేసే వ్యవసాయ పద్ధతి?

జ. సాంద్ర వ్యవసాయం

69. వ్యవసాయం పనులన్నీ యంత్ర సహాయంతో చేస్తూ విశాల భూభాగాన్ని సాగు చేసే వ్యవసాయ పద్ధతి?

జ. విస్తృత వ్యవసాయం

70. విస్తృత వ్యవసాయం ఆసియాలోని ఏ ప్రాంతంలో అమల్లో ఉంది?

జ. మధ్యాసియా

71. ఇనుప ఖనిజ ఉత్పత్తిలో ప్రపంచంలో ప్రథమ స్థానంలో ఉన్న దేశం?

జ. రష్యా

72. ఆసియాలో సాంద్ర రైల్వే వ్యవస్థ ఏ దేశంలో ఉంది?

జ. జపాన్

73. ఆసియాలో అతిపెద్ద రైల్వే వ్యవస్థ ఉన్న దేశం?

జ. భారతదేశం

74. ప్రపంచంలోనే అతి పొడవైన రైలుమార్గం ఏ దేశంలో ఏ ప్రాంతంలో ఉంది?

జ. రష్యాలోని వోల్గాగ్రాడ్ నుంచి వ్లాడివోస్టాక్ వరకు – 8,640 కి.మీ.

75. సూయజ్ కాలువ తవ్వకం వల్ల ఏ దేశాల మధ్య దూరం చాలా తగ్గింది?

జ. భారతదేశం – యునైటెడ్ కింగ్‌డమ్

76. ఓల్గా, డాన్ నదులు ఏ దేశంలో రవాణాకు ఉపయోగపడుతున్నాయి?

జ. రష్యా

77. జపాన్ దేశ ప్రధాన ఎగుమతులు?

జ. ఎలక్ట్రానిక్ పరికరాలు

78. ఆసియా ఖండంలో రష్యాలో మాత్రమే లభించే ఇంధన ఖనిజం?

జ. లిగ్నైట్

79. ఆసియా ఖండంలో ముత్యాల ఉత్పత్తిలో అగ్రగామిగా ఉన్న దేశాలు?

జ. జపాన్, చైనా, శ్రీలంక, భారతదేశం

80. ఆసియా ఖండంలో అధికంగా ఉప్పును సాగు చేస్తున్న దేశాలు?

జ. చైనా, రష్యా, ఇండియా

SAKSHI